క్లుప్తంగా

ఓటరు నమోదు గడువు పెంచాలి



డీఆర్వో ఉదయభాస్కరరావుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

భీమవరం: ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గడువు పెంచాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.ప్రకాశం, బీవీ నారాయణ జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావుకు బుధవారం వినతిపత్రం అందించారు. జిల్లాలో గత వారం రోజులగా ఎడతెరపిలేని వర్షాల కారణంగా ప్రభుత్వం స్కూళ్లకు సెలవు ప్రకటించి నేపథ్యంలో ఉపాధ్యాయులు ఓటరు నమోదు దరఖాస్తులను రెవెన్యూ కార్యాలయాల్లో సమర్పించలేకపోయరని పేర్కొన్నారు. వారం రోజులు సమయం పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

సభ్యత్వ నమోదు ప్రారంభం

భీమవరం: బీజేపీ సభ్యత నమోదు కార్యక్రమం జిల్లాలో ప్రారంభమైందని 45 రోజుల వరకు కొనసాగుతుందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. బుధవారం బీజేపీ స్థానిక జిల్లా కార్యాలయంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ బీజేపీ సభ్యత్వం తీసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి పేరిచర్ల వెంకట శ్రీనివాసరాజు (సుభాష్), అసెంబ్లీ కన్వీనర్ కాయిత సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్

నరసాపురం: నరసాపురం కోర్టు ఆవరణలో ఈనెల 14వ తేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు నరసాపురం పదో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.విజయదుర్గ తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పోలీసులు, న్యాయవాదులు కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాజీ చేసుకోదగిన సివిల్, క్రిమినల్ అన్ని కేసులు పరిష్కరించుకోవచ్చని వివరించారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

నరసాపురం: క్యాన్సర్ వ్యాధిపై మహిళలు అవగాహనతో ఉండాలని గ్రంధి విజయలక్ష్మి, సత్యనారాయణ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, గైనకాలజిస్ట్‌ల సంఘం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ మాదంశెట్టి పద్మావతి సూచించారు. పట్టణంలోని అశ్వని ఆసుపత్రిలో బుధవారం ఉచిత రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా గత 15 ఏళ్లగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వారా కాన్సర్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. 30 సంవత్సరాలు దాటిన తరువాత తరచూ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, బళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవడం అభినందనీయం

- కలెక్టర్ నాగరాణి
- విజయవాడకు ఆహార పదార్థాల తరలింపు





భీమవరం : డీఎన్నార్ కళాశాల ఆధ్వర్యంలో సిద్ధం చేసిన ఆహారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నాగరాణి, కాళ్ల : సీసలి నుంచి ఆహార పొట్లాలను పంపిస్తున్న దృశ్యం



భీమవరం : విజయవాడకు ఆహార పొట్లాలు, వాటర్‌బాటిళ్లను తరలిస్తున్న దృశ్యం



భీమవరం : సూర్యమిత్ర ఆధ్వర్యంలో దుప్పట్లు సిద్ధం

భీమవరం: విజయవాడలో వరద బారిన పడి ఇబ్బందులు పడుతోన్న బాధితులకు ఆహారం పంపిణీ చేయడానికి విద్యాసంస్థలు, దాతలు ముందుకురావడం అభినందనీయమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్థానిక డీఎన్నార్ కళాశాల ఆధ్వర్యంలో సిద్ధం చేసిన ఆహార ప్యాకెట్లను బుధవారం కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగురోజులుగా వరద నీటిలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్న వారికి డీఎన్నార్ కళాశాల యాజమాన్యం నాలుగు వేల ఆహార ప్యాకెట్లు సిద్ధం చేయడం ప్రశంసనీయమని అన్నారు. ఈ స్ఫూర్తితో దాతలు ముందుకురావాలని కోరారు. కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు), ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వి.ప్రవీణ్, ఎస్ అనిల్‌దేవ్, కళాశాల అసిస్టెంట్ సెక్రటరీ కొత్తపల్లి శివరామరాజు తదితరులుపాల్గొన్నారు.

సూర్యమిత్ర ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో..
విజయవాడ వరదబాధితులకు ఐదు వేల బిర్యాని ప్యాకెట్లు, ఐదు వేలు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు సూర్యమిత్ర అధినేత యిర్రింకి సూర్యారావు తెలిపారు. బుధవారం ఆహారం ప్యాకెట్లు, దుప్పట్లు తీసుకెళ్లే వాహనాన్ని ఎమ్మెల్యే అంజిబాబు జెండా ఊపి ప్రారంభించినట్టు చెప్పారు.

ఆక్వా డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....
రెండు వేల ఆహార ప్యాకెట్లను కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు సమక్షంలో విజయవాడ తరలించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నడింపల్లి వెంకటరామరాజు, వేగేశ్న రమేష్‌రాజు, కడలి రమణ, మంతెన రామ్‌కుమార్‌రాజు, గాదిరాజు సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో...
ఐదు వేల ఆహార ప్యాకెట్ల పంపిణీ చేసినట్టు కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు, ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు తెలిపారు. కళాశాల విద్యార్థుల సహకారంతో ఆహారం ప్యాకెట్లు సిద్ధం చేశామని చెప్పారు.

లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో....
మూడు వేల భోజనం ప్యాకెట్లు తయారు చేయించినట్టు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పేరిచర్ల మూర్తిరాజు, గోపిశెట్టి మురళీకృష్ణారావు చెప్పారు. సీహెచ్ కృష్ణంరాజు వ్యక్తిగత ఆర్థిక సాయం రూ.2 లక్షల వ్యయంతో ఆహార పదార్థాలు తయారు చేయించగా కలెక్టర్ నాగరాణి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు.

కృష్ణ బలిజ సంఘం సాయం రూ.75 వేలు
వరద బాధితుల సహాయార్థం కృష్ణ బలిజ టీడీపీ బీసీ రాష్ట్ర సాధికారిత కమిటీ ఆధ్వర్యంలో రూ.75 వేలు ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబుకు బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశామని గంటా త్రిమూర్తులు తెలిపారు. కార్యక్రమంలో గంటా నర్సింహమూర్తి, మెంటే పార్థసారధి, మద్దుల రాము, యలమంచిలి శ్రీను, మరపట్ల శ్యామ్ బాబు, విన్నకోట వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది
కాళ్ల: వరద బాధితులకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని కాళ్ల ఇన్‌చార్జి తహసీల్దార్ ఇ.నాగార్జున అన్నారు. కాళ్ల మండలం దొడ్డనపూడి సర్పంచ్ కొల్లి సుబ్బారావు, కోరా రామ్మూర్తి, సీసలి మాజీ సర్పంచ్ కట్రెడ్డి శ్రీనివాసరావు, సీసలి జనసేన గ్రామాధ్యక్షుడు నూకల భోగేంద్రబాబు సహకారంతో సుమారు 5 వేలు ఆహార పొట్లాలు, 5 వేలు వాటర్ బాటిల్స్‌ను బుధవారం ప్రత్యేక వ్యాన్‌లో విజయవాడకు పంపించారు. కార్యక్రమంలో జీవీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, మండల పరిషత్ ఏఓ ప్రభాకరరావు, ఆర్ఐ లక్ష్మీ కిరణ్, వీఆర్వోలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహార పదార్థాల పంపిణీ
వీరవాసరం: బెంగళూరు కేంద్రంగా అంతర్జాతీయ వెజిటేబుల్స్ ఎక్స్‌పోర్ట్స్ అధినేత వీరవాసరం మండలం నవుడూరు గ్రామానికి చెందిన అడబాల నారాయణరావు ఆధ్వర్యంలో బుధవారం ఐదు వేల మంది సరఫరడా భోజనం మంచినీరు వాహనాలను విజయవాడకు తరలించారు. కార్యక్రమంలో నవుడూరు గ్రామ యువత జనసైనికులు పాల్గొన్నారు.

పెదపుల్లేరు నుంచి..
ఉండి: మండలంలోని పెదపుల్లేరు గ్రామ ప్రజలు విజవాడకు ఆహార పొట్లాలను బుధవారం పంపించారు. తహసీల్దార్ నాగార్జున ఈ కార్యక్రమాన్ని పరిశీలించి పెద్దలు, గ్రామ ప్రజలను అభినందించారు.

సహాయ చర్యల్లో భాగస్వాములు కండి

భీమవరం (ప్రకాశంచౌక్): ది భీమవరం ఆక్వా డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు వేల ఆహార పదార్థాలను జేపీ రోడ్డులోని శ్రీభగవాన్ ట్రేడర్స్ కార్యాలయం వద్ద నుంచి విజయవాడ తరలించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. బాధితుల సహాయక చర్యల్లో దాతలు భాగస్వాములు కావాలని కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో ది భీమవరం ఆక్వా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నడింపల్లి వెంకట రామరాజు, కార్యదర్శి వేగేశ్న రమేష్ రాజు, కడలి రమణ, వేస్వర్ వర్మ, వంశీ, అభిలాష్ వర్మ, జోగిరాజు, కిషోర్ రాజు, భగవాన్, నాగేశ్వర్రావు, రంగరాజు, మంతెన రామ్ కుమార్ రాజు, పేరిచర్ల లక్ష్మణ వర్మ, నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, కంతేటీ వెంకటరాజు, గాదిరాజు సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్ణచంద్రరావుకు ఘన నివాళి



పూర్ణచంద్రరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్

భీమవరం అర్బన్: వైఎస్సార్ సీపీ కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రేవు పూర్ణచంద్రరావు అని మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం దొంగపిండి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పూర్ణచంద్రరావు చిత్ర పటం వద్ద మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్ణచంద్రరావు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ప్రజాభివృద్ధికి కృషి చేసిన ఆయన ప్రజల మనసుల్లో ఎప్పుడూ ఉంటారని అన్నారు. కార్యకర్తలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేశారని చెప్పారు. ఆయన కుమారులు రాజు, నాగరాజు, మోహన్ నాయకర్‌లను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, మండల కన్వీనర్, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్‌లు జల్లా కొండయ్య, తిరుమాని శ్రీనివాస్, కోళ్ల బాలకృష్ణ, ఒడుగు ముత్యాలరావు, ఎంపీటీసీ సభ్యుడు తిరుమాని తులసీరావు, నాయకులు రేవు రాంబాబు, తిరుమాని బాలచంద్రరావు, యాతం సాయి, జవ్వాది గణేష్, కోమటి రాంబాబు, నామన మహేష్, కొల్లాటి సోమరాజు, బస్వాని స్వామి, రేవు బాలకృష్ణ, సంధి డానియేల్ తదితరులు ఉన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

ఆకివీడు : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల్ని జిల్లా విద్యాశాఖ అధికారులు బుధవారం ప్రకటించారు. మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఆకివీడు మండలం పెదకాపవరం జెడ్పీహైస్కూల్ ఉపాధ్యాయులు ఎం.బలరాముడు, చినకాపవరం జెడ్పీ హైస్కూల్ నుంచి బి.కిషోర్‌బాబు, అయిభీమవరం ఎంపీపీ స్కూల్ నుంచి టి.వీర భద్రాచార్యులు (చిట్టి), సిద్ధాపురం ఎంపీపీ స్కూల్ నుంచి బీవీఎల్ ప్రసన్న దుర్గలు ఎంపికయ్యారు. వీరు ఉపాధ్యాయ దినోత్సవం రోజున భీమవరంలో జరిగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి చేతుల మీదుగా అవార్డులను అందుకోనున్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

కాళ్ల: ఉత్తమ ఉపాధ్యాయులుగా కాళ్ల మండలం ఎల్ఎన్ పురం శివారు మెండి మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు గునుపూడి బేబీ ప్రశాంతి, బొండాడ చినపేట మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు డీవీ సత్యనారాయణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని ఎంఈఓలు బుధవారం తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వీరు ఈనెల 5వ తేదీన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు పొందనున్నట్టు పేర్కొన్నారు. వారిని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు ఉపాధ్యాయ దినోత్సవం
ఉండి: మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం 9:30 గంటలకు ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉండి శశి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించనున్నట్టు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సత్తి బ్రహ్మారెడ్డి, ముదునూరి శివరామరాజు బుధవారం తెలిపారు. ఇజ్జిరోతు వెంకటేశ్వరరావు (ఉండి), దువ్వూరి శ్రీవిద్య (వాంద్రం) ఉపాధ్యాయులను సత్కరిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఉండి సెంటర్‌లో కాశీవిశ్వేశ్వరరావు బట్టల దుకాణం వద్ద వినాయకచవితిని పురస్కరించుకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సన్మానం



ఉపాధ్యాయులను సత్కరించిన దృశ్యం

భీమవరం: విద్యార్థులు భవిష్యత్‌కు మూల స్తంభాలు ఉపాధ్యాయులేనని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక, జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 28 మంది వివిధ పాఠశాల, కళాశాలలోని ఉపాధ్యాయ, అధ్యాపకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలతోపాటు వేంకటేశ్వర బధిర పాఠశాల, రమణరాజు వికలాంగుల పాఠశాల, అరుణోదయ మనోవికాస కేంద్రంలోని ఉపాధ్యాయులను సత్కరించి, ప్రశంసాపత్రాలను అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో పొత్తూరి బాపిరాజు, నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, నందమూరి రాజేష్, గోపిశెట్టి మురళీకృష్ణ, ఇందుకూరి ప్రసాద్‌రాజు, కలిగొట్ల గోపాలశర్మ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

నరసాపురం: పర్యావరణహితం కోసం ప్రతి ఒక్కరూ గణపతి పూజలో మట్టి విగ్రహాలను ఉపయోగించాలని కాపు వనితాక్లబ్ రీజినల్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి సూచించారు. బుధవారం కాపు వనితాక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బాలగణపతి ఆలయం వద్ద వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. క్లబ్ ఉపాధ్యక్షురాలు పిప్పళ్ల సుప్రియ సౌజన్యంతో విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రసాయన రంగులతో తయారు చేసి విగ్రహాలు నిమర్జనం చేయడం ద్వారా నీరు కలుషితం అవుతుందని చెప్పారు. క్లబ్ ప్రతినిధులు బండి స్వర్ణలత, పుప్పాల ఉషాకమల, తోట భారతి, సుంకర రాజకుమారి పాల్గొన్నారు.

గణేష్ మట్టి ప్రతిమలనే పూజిద్దాం



వీరమ్మ పార్క్ వద్ద మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న దృశ్యం



మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిమలు పంపిణీ

భీమవరం: మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గణపతి మట్టి ప్రతిమ, చవితి వ్రతకల్ప పుస్తకం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు గణేశ్ నవరాత్రుల్లో మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలన్నారు. ఈ సందర్భంగా వరద బాధితుల సహాయ నిధికి తాడిమళ్ల గిరి రూ.50 వేలు విరాళం చెక్కును అంజిబాబుకు అందించారు. కార్యక్రమంలో మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, పీఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు, కారుమూరి సత్యనారాయణమూర్తి, కొత్త శ్రీనివాస్, కనగర్ల విజయ రామకృష్ణ, పున్నాని కన్నయ్య, కురిశెట్టి నాని, కోట్ల నాని, చవ్వా శ్రీనివాస సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వీజేఎఫ్ ఆధ్వర్యంలో..
భీమవరం: వాసవి జాగృతి ఇంటర్నేషనల్ (వీజెఎఫ్) క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వీరమ్మ పార్క్ వద్ద బుధవారం గణేష్ మట్టి ప్రతిమలు, వినాయక చవితి వ్రతకల్ప పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు (చినబాబు) మాట్లాడుతూ కాలుష్య నివారణకు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్షుడు పర్రిపాటి శ్రీను మాట్లాడుతూ వెయ్యి గణేష్ మట్టి ప్రతిమలు, చవితి వ్రతకల్ప పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్టు ప్పారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, క్లబ్ ప్రధాన కార్యదర్శి సబ్బిశెట్టి గణేష్, ప్రసాద్, సంకఅనంత గోపాలం, నాగసూరి మురళీమోహనరావు, సమయమంతుల నాని, జూలూరి ఆదినారాయణ, పర్రిపాటి వెంకట పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

నోటీసుల తిరస్కరణ



నోటీసుల్ని తిరస్కరించి ఆందోళన చేస్తున్న ఆక్రమణదారులు

ఆకివీడు : స్థానిక అయిభీమవరం రోడ్డు ప్రాంతంలోని మూలలంక బోదె గట్టు ఆక్రమణల్ని తొలగించేందుకు బుధవారం నగర పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసుల్ని ఇచ్చేందుకు వెళ్లిన నగర పంచాయతీ మేనేజర్ వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బందికి ప్రతిఘటన ఎదురైంది. నోటీసులు తమ గోడలపై అంటించవద్దని ఆక్రమణదారులు ప్రతిఘటించారు. అయినా కొన్ని ఇళ్ల గోడలకు నోటీసులు అంటించడంతో సిబ్బందిని బాధితులు, సీపీఎం నాయకులు కె.తవిటినాయుడు, బీవీ వర్మ, సందక సూరిబాబు, బి.రాంబాబు, దోకల లక్ష్మి, రవితేజ తదితరులు నిలదీశారు. దీంతో నగర పంచాయతీ మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై నాగరాజు రంగ ప్రవేశం చేసి బాధితుల్ని వారించారు. తమకు ఇళ్ల స్థలం కేటాయించి, రూ.4 లక్షలు సాయం అందించాలని, ఏడాది గడువు ఇవ్వాలని బాధితుల డిమాండ్ చేశారు. ఘటనా స్థలం వద్ద బాధితులు ధర్నా చేయడంతో దీంతో కొంత సేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఘటనా స్థలానికి తహసీల్దార్ వెంకటేశ్వరరావు, సీఐ జగదీశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానంగా ఏటిగట్టు లైటింగ్

నరసాపురం: నరసాపురం గోదావరి ఏటిగట్టు పొడవునా వీధి లైట్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఎక్కడా సవ్యంగా లైట్లు వెలగడం లేదు. కొన్నిచోట్ల పోయిన లైట్లను మునిసిపల్ అధికారులు తిరిగి ఏర్పాటు చేయడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వలందర్‌రేవు, లలితాంబ ఘాట్ వద్ద, పడవల రేవు తప్పిస్తే ఏటిగట్టు పొడవునా మరెక్కడా వీధి దీపాలు వెలగడం లేదు. ప్రస్తుతం వర్షాలు అధికంగా పడుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజూ ఏటిగట్టు ప్రాంతానికి సాయంత్రం వేళల్లో పట్టణవాసులు పెద్ద సంఖ్యలో సేద తీరేందుకు వస్తారు. రాత్రి వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పీహెచ్‌సీలో అదనపు గది ప్రారంభం

పాలకోడేరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు గదిని, వాష్ రూమ్‌లను ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు ప్రారంభించారు. గ్రామంలోని అభివృద్ధి చేసిన పశువుల ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రజావసరాల దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. పీహెచ్‌సీ డాక్టర్ చినమిల్లి వెంకట రంగమనాయుడు, సొసైటీ మాజీ చైర్మన్ కొత్తపల్లి నాగరాజు, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన విరమణ

భీమవరం: విద్యుత్ మీటర్ రీడర్ల వేతనాలు ఎస్క్రో అకౌంట్స్ ద్వారా చెల్లించడానికి అధికారులు అంగీకరించడంతో విద్యుత్ మీటర్ రీడర్స్ విధులు బహిష్కరణను విరమించుకున్నట్టు విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు కోనాల భీమారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ, ఎస్ఈ, డీఈఈ తదితర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

భీమవరం మండలంలో భారీ వర్షం



కొత్తపూసలమర్రులో భారీ వర్షానికి రోడ్డుపైకి వచ్చిన వర్షపు నీరు

భీమవరం అర్బన్: భీమవరం మండలం యనమదుర్రు, దిరుసుమర్రు, గొల్లవానితిప్ప, లోసరి, తోకతిప్ప, నాగిడి పాలెం, గూట్లపాడు, దొంగపిండి, కోమటితిప్ప నార్త్, దెయ్యాలతిప్ప, అనాకోడేరు, కొమరాడ, వెంప, తుందుర్రు, తాడేరు, చినఅమిరం, రాయలం తదితర గ్రామాలలో బుధవారం భారీ వర్షం కురిసింది. పల్లపు గ్రామాలైన నాగిడిపాలెం, దొంగపిండి, లోసరి, తోకతిప్ప, కొత్తపూసలమర్రు, గూట్లపాడు గ్రామాల్లో శివారు ప్రాంతాల రోడ్లు జలమయమయ్యాయి. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. యనమదుర్రు డ్రెయిన్ ఉధృతి పెరుగుతుండటంతో తమ చేలు ఎక్కడ ముంపుకు గురవుతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ వర్షాలు వల్ల ఆక్వా చెరువులకు పీహెచ్ తగ్గిపోయి ఆక్సిజన్‌లో హెచ్చుతగ్గులు వస్తాయని పలువురు రైతులు చెబుతున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



Services

■ఫింగో ఎంటర్‌ప్రైజెస్ అన్ని రకాల వ్యాపార ప్రాజెక్ట్‌లను అందిస్తుంది వ్యక్తిగత, వ్యవసాయ, విద్య DMA స్వాగతం, జీతం+కమీషన్, ✆ 9266809540. [T-278]

BUSINESS OFFER
■ద్వారకాఎంటర్‌ప్రైజెస్‌పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [G-2157]



Wanted

■ ఏలూరులో మెడికల్ కేర్‌లో ANM లు PRO లు మరియు ఫీల్డ్ వర్క్‌కి స్టాఫ్ కావలెను. స్త్రీలకు వసతి భోజన సదుపాయం కలదు. సంప్రదించండి : 94919 62196. [P-749612]

■ అకౌంటెంట్ కావలెను. (పురుషుడు) విద్యార్హత డిగ్రీ (Tally, M.S.Office) (Tally - కంపల్సరీ) 2సం॥ అనుభవం. తణుకు పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర॥ 98495 62666. [P-779481]

■ కన్సల్టెన్సీ కాదుVIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం.HYD. 8317512135. [HA-98358]

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం జీతం 20K.ఫోన్: 8977639662, 8977639663 [H-796273]

■ Wanted Male and Female work for MNC company Qul:10th to degree, Sal: 15k to 25k. cont: 9030612463 (work from home facility is available) [G-9026]

■E. Kart నందు Urgent గా స్త్రీ/పు॥ కావలెను. Inter, Any Degree. Salary: 14500/- Online are Available. Cell: 9014547408, 9666275640. [W-1239963]

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమవరం డివిజన్
✆ 90102 23729
✆ 79955 66351
✆ 90108 51166
Office mail : tpgadvt@gmail.com